నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 06, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత 32వ వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు. జనవరి 8న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై అవిశ్వాస నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో సోమవారం జరిగిన చైర్మన్ ఎన్నికలో బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు.

# నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల ప్రజలకి కేసిఆర్ క్షమాపణ చెప్పాలి

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*నల్లగొండ జిల్లా బ్యూరో*



నల్లగొండ ప్రజలకు కెసిఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి తీరని ద్రోహం చేసారని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. రెండు వేల కోట్లు ఇస్తే పూర్తి అయ్యే ప్రాజెక్టు లకి కూడా పదేండ్లు ఒక్క రూపాయి ఇవ్వకుండా పక్కకి పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు సమావేశంలో 811 టిఎంసీల కృష్ణా నీటిలో తెలంగాణకు 299 టిఎంసీలు..... ఆంధ్రప్రదేశ్ వాటా 512 టిఎంపీలు చొప్పున పంచుకోవాలని 18,19 జూన్, 2015 రోజున జరిగిన సమావేశంలో ఒప్పందం పై సంతకం పెట్టిన విషయం వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మీ లిక్కర్ కేసులు మాఫీ చేయించుకోవడం కోసం నల్లగొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల ప్రయోజనాలని ఫణంగా పెట్టారని ఆయన మండిపడ్డారు. కెసిఆర్ అనే వ్యక్తి 2 లక్షల మందితో నల్లగొండ లో సభ పెట్టి కృష్ణా నది నీళ్ల గురించి మాట్లాడతానని స్టేట్మెంట్ ఇవ్వడం దారుణమని ఆయన అన్నారు. కృష్ణా ప్రాజెక్టు నీళ్ల కోసం తెలంగాణ ఆంధ్రా పోలీస్ లు కొడుతుంటే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పిలిచి హైదరాబాద్ బిర్యానీ పెట్టి పంపించిన దుర్మార్గుడు కెసిఆర్ అని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులన్నీ జగన్ మనుషులకి ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఇద్దరు కలిసి కుమ్మక్కై తెలంగాణని నిండ ముంచిన కెసిఆర్....కాంగ్రెస్ మీద విమర్శలు చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి అప్పగించాడని చెప్పడానికి కెసిఆర్ కి సిగ్గుండాలని మండిపడ్డారు. 2015 నాడు నీ ఆఫీసర్లు సంతకాలు పెట్టిన పేపర్లు ఇంత బాజాప్తా కనిపిస్తుంటే తప్పుడు ఆరోపణలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. మేమొచ్చి రెండు నెలలు పూర్తి కానేలేదు. పదేండ్లు అధికారం వెలగబెట్టి చెయ్యాల్సిన తప్పుడు పనులన్నీ చేసి... దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులు కట్టకుండా ఎడారి చేసి... ఉత్తర తెలంగాణలో కట్టిన ప్రాజెక్టు లను కమిషన్లు దండుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టి కాంగ్రెస్ ని విమర్శించడం లో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. మేడిగడ్డ, సందిళ్ల బ్యారేజీలు ఇప్పటికే నెర్రెలు బారాయని, రేపో మాపో కూలిపోతాయని అన్నారు. ఇవన్నీ పక్కకి పెట్టి నల్లగొండకి వచ్చి మీటింగ్ పెట్టి ఏ చే సావని ప్రశ్నించారు. చావు తప్పి కన్ను లొట్టబోయినట్టు రెండు వేల మెజార్టీతో గెలిచిన సూర్యాపేట ఎమ్మెల్యే మా సిఎం మీద మాట్లాడుతున్నడు...నేను పదవి చేపట్టిన రెండు నెలల్లోనే ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులకు 1500 కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ చేయించాను. ఏఎంఆర్ మెయిన్ కెనాల్ పనులకోసం 525 కోట్ల రూపాయల ప్రతిపాదనలని ఫైనాన్స్ కి పంపించా.. ఇతర కాలువల పనుల కోసం మరో 500 కోట్ల ప్రతిపాదనలు సిద్దం చేశామని చెప్పారు. డిండి ప్రాజెక్టు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేను నిరంతరం పని చేస్తున్నామని ఆయన చెప్పారు. మేము జిల్లా మీద ప్రేమతో పని చేస్తున్నామని, కెసిఆర్ కోసమే పని చేసిన మాజీ మంత్రి ఇవ్వాల మమ్మల్ని విమర్శించడం ఏంటని నిలదీశారు. జిల్లాలో ఒక్కటి మినహా అన్ని నియోజవర్గాల్లో యాభై వేల పై చిలుకు మెజారిటీలతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా ఇంకా బిఆర్ఎస్ నాయకులకి సిగ్గు రాలేదని ఆక్షేపించారు. రాబోయే రోజుల్లో నల్లగొండ ప్రజలు రెండింటికి రెండు పార్లమెంట్ స్థానాల్లో బిఆర్ఎస్ఖ కి డిపాజిట్లు లేకుండా చేస్తారని అన్నారు. కృష్ణా నది వాటా గురించి బిఆర్ఎస్ నాయకుల మోసం ఆధారాలతో సహా స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇంకా బుకాయించకుండా... కేసుల నుంచి బయల పడేందుకు తెలంగాణ ప్రజల నీటి హక్కులని ఫణంగా పెట్టారని మండిపడ్డారు.

# జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ)పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్లగొండ జిల్లా బ్యూరో*



శాంతి భద్రలతను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహిచరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చ ట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

## గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి



*నల్లగొండ జిల్లా బ్యూరో*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితలకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదులను ఆన్‌లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## మొద్దుల చెరువు వద్ద గంజాయి సరఫరా చేస్తున్న నిందితుల అరెస్టు

## నిందితుల నుండి 4.6 కేజీలరూ. 1,15,500 విలువ గల గంజాయి స్వాధీనం

## గంజాయి సరఫరా చేసే,వినియోగించే వారి పై నిఘా పెంచాం : జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



మునగాల, మేజర్‌న్యూస్ : గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం మునగాల పోలీస్ స్టేషన్‌లా మండలం లోని మొద్దుల చెరవు వద్ద గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డ నిందితుల వివరాలు వెల్లడించారు. సూరాపేటకు చెందిన మొంత బోయిన గణేష్, రావి పహాడ్‌కు చెందిన జూకాటి కార్తీక్, ఎలుగు మహేష్‌లు గంజాయి కొనుగోలు చేసి అమ్మడానికి తీసుకెళ్ళుతుండగా మునగాల పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 4.6 కేజీలరూ. 1,15,500 విలువ గల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ ప్రకాష్, సిఐ వీర రాఘవులు, ఎస్,ఐ లోకేష్, మోతే పోలీసులు ఏఎస్ఐ మల్సూర్, నాగేశ్వరావు, సుధీర్ కుమార్,రవి కుమార్, వెంకటేశ్వర్లు, రాంబాబు, పుల్లా రావుబాబు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10,11న నల్లగొండ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు నేనావత్ ఉమా




దేవరకొండ, మేజర్‌న్యూస్ః భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల)లో నల్లగొండ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వేక్షన్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యురాలు నేనావత్ ఉమా మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు భీటీ బచావో బేటి పడావో అంటే మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో స్త్రీలు బయట తిరగలేని పరిస్థితుల్లో ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప విద్యార్థులు ఇప్పటికి వంటింటి కుందే లు గానే మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నా జిల్లాలు యూనివర్సిటీల సబ్ కమిటీలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 300 మంది ఈ కన్వెన్షన్ కు హాజరవుతున్నారని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు అఖిల భారత గర్ల్స్ కన్వీనర్ దిప్తితాదార్ హాజరు అవుతారు. ఈ కన్వెన్షన్ లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల లో విద్యార్థిని ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక చట్టాల పైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించడం కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెక్షన్ కు నల్లగొండ పట్టణం వే దిక కానుందని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు నల్లగొండ పట్టణం వేదిక కానుందని అన్నారు. ఈ తెలంగాన రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ గర్ల్స్ నాయకురాలు సరస్వతి, అనిత, అఖిల, దివ్య, మంజుల, సుప్రియ, శ్రావణి, అనూష, నందిని తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

### పోస్టు కార్డు ద్వారా ముఖ్యమంత్రికి విద్యార్థుల వినతి

నల్లగొండ, మేజర్‌న్యూస్ ః పాఠశాలలోని సమస్యలను వివరిస్తూ, వాటిని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి జడ్ పి హెచ్ ఎస్ మామిడాల, తిప్పర్తి మండలం విద్యార్థులు సోమవారం పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. పాఠశాలలో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు, గత 4 సంవత్సరాలుగా సైన్స్ ఉపాధ్యాయుల పోస్టు ఖాళీగా ఉండటం వల్ల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని, అలాగే పై కప్పు లేని బాలికల మూత్రశాల వల్ల బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పోస్టు కార్డు ద్వారా విన్నవించే వినూత్న కార్యక్రమంలో జెడ్‌పిహెచ్‌ఎస్, మామిడాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయం అని విద్యార్థుల, తల్లిదండ్రుల, గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.



## మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి దంపతులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి







కోదాడ, మేజర్‌న్యూస్ : శాంతినగర్ లిఫ్ట్ మంజూరు చేయించడంతో మంత్రి ఉత్తమ్, పద్మావతి దంపతుల చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి దంపతులు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ముసుకు శ్రీనివాసరెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు బాధ్యతలో తమ విధులు నిర్వహించాలి

### రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయాదిత్య భవన్ లోగ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులుగా అధికారులు ఎన్నికలు నిర్వహించే వరకు అదనపు బాధ్యతలు నిర్వహించవలసి ఉన్నందున గ్రామ పంచాయితీలో ముఖ్యంగా త్రాగునీటి సమస్య య పరిష్కరించాలని అన్నారు. రాబోయే ఫిబ్రవరి, మార్చి నెలలలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున, తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ట్యాంకులు, పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయాలని అన్నారు. ఎమ్మెల్యే లకు కేటాయించిన నిధుల నుంచి తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించడడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్య ఉంటే జిల్లా



కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు గ్రామ పంచాయితీలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గామ్ర పంచాయితీ ప్రత్యే అధికారులు తమ విధుల పట్ల సంపూర్ణ అవగాహ న కలిగి ఉండి గ్రామ పంచాయితీలో ఎటువంటి నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, ఎంత ఖర్చు పెట్టారు, అని పరిశీలించాలన్నారు. గ్రామ పంచాయితీలో ముఖ్యంగా తాగు నీటి సమస్య అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామ పంచాయితీ ఇంటి పన్నులే అవుట్ అనుమతులు, నాలా టాక్స్ సమక్రమంగా వసూలు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీ కి వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయితీ నిర్వహణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగింది. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తులకు ఒక లక్ష రుణం 5 శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందని, 18 నెలల్లో తిరిగి చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్.పి.సి. ఈ.ఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, డి.పి.ఓ విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా వెంకటరమణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన కురుమేటి వెంకటరమణను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు, సామాజిక న్యాయం ఎజెండాలుగా పోరాటం చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### దరఖాస్తుకు నేడే చివరి తేదీ

### మాజీ ఎంపీటీసీ శేఖర్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చింతపల్లి మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఈరోజు మంగళవారం చివరి తేదీ, ప్రతి ఒక్కరు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పోలేపల్లి రాంనగర్ మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల శేఖర్ పట్టభద్రులను కోరారు. ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో ఫోటో, డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ లిస్ట్ కార్డు ద్వారా అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య, మాజీ ఎంపిటిసి శేఖర్, వణ మైసమ్మ గుడి చైర్మన్ సిద్ధగోని కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో మారుమోగిన బి.సిల ధర్నా




నల్లగొండ, మేజర్‌న్యూస్ ః పార్లమెంట్ లో బి.సి. బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ బి.సి. సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. "ఓట్లు బి.సి లవి- సీట్లు అగ్రకులాలకా!- రాజ్యాధికారంలో వాటా కావాలి" అంటూ నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సంవత్సరాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. బి.సి.లకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు-బర్రెలు-పందులు-పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సి లను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అణచివేయడానికి చూస్తున్నారు. రాజకీయ రంగంలో ప్రతినిత్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసింది అన్నారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభాల లెక్కల లో బి.సి కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ మహాధర్నాలో మురళి, ముత్యం వెంకన్న, కిరణ్, బ్రహ్మేందర్, సునీత, యుగేందర్, కృష్ణమాచారి, దుడుకు లక్ష్మీనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులను అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పివి శ్యాంసుందర్‌రావు




భువనగిరి మేజర్‌న్యూస్ఃఏబీవీపీ ఆద్వర్యంలో గత నెల 24 నుండి 28వ తేది వరకు స్వామి వివేకానంద నేతాజీ సుబాష్ చంద్రబోష్ జయంతిని పురష్కరించుకుని నిర్వహించిన క్రికెట్,కబడ్డీ పోటీలలో గెలుపోందిన టీములకు సోమవారం భువనగిరి పట్టణంలోని ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హల్‌లో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమములో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు పివి శ్యాంసుందర్‌రావు పాల్గోన్ని గెలుపోందిన వారికి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడ పోటీ పడాలని అన్నారు.ఏబీవీపీ గత 75 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలపైన పోరాడుతుందని తెల్పారు.ఈ దేశంలోని యువత అందరు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ దేశం కోసం ఈ సమాజం కోసం ప్రతి విద్యార్థి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, కల్లుల ప్రమోద్,బేచ్చి,దీపిక,సాయి,నితిన్,సంజయ్, సాయిరాం, గణేష్ పాల్గోన్నారు.

# 2024-27 వరకు యాదాద్రి జోన్-5 అధ్యక్షులుగా కే.సుదర్శన్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జనరల్ బాడీ సమావేశం సోమవారం హైద్రాబాద్‌లో నిర్వహించినారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డిపార్మెంట్ ఎంప్లాయిస్ అసోసియోషన్ హైద్రాబాద్ ఆద్వర్యంలోని 33 జిల్లాలు, ఎస్‌టిఎలతో కూడిన రవాణా శాఖలోని ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లతో అసోసియోషన్‌ను ఏర్పాటు చేయాలని తిన్మారించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఉద్యోగుల సంఘం 2024-27 వరకు యాదాద్రి జోన్-5 అధ్యక్షులుగా కే.సుదర్శన్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జిల్లా అథ్లెటిక్స్‌లో ప్రతిభను చాటిన "సెయింట్ ఎలిజబెత్ స్కూల్"విద్యార్థులు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లాలో జరుగుతున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ సెలక్షన్స్‌లో భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యాలయం "సెయింట్.ఎలిజబెత్ స్కూలు"విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 50,100,300,400 మీటర్ల లాంగ్ జంప్,రన్నింగ్,షాట్‌పుట్ లాంటి వివిధ విభాగాల లో పాల్గోన్న విద్యార్థులు ఎం.కైలాస్,పి.మాన్విక, వి.కృతిక, పి.మణిచరణ్, బి.అలిసగ్రేస్, ఎ.అనురుద్,హర్షిత్ పాల్గోని జిల్లా స్థాయిలో విజయం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లాలీ,వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ పవిత్రరాణి మాటలాడుతు తమ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాదు అని విద్యార్థులకు చదువుతో పాటు ఆట,పాటలలో కూడ మంచి తర్ఫిదును ఇస్తున్నామని తెల్పారు. ఇప్పటికే పలు క్రీడలలో జిల్లా,రాష్ట్ర స్థాయిలలో విజయాలను నమోదు చేసారని తెల్పారు.ఈ కార్యక్రమములో వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి పాల్గోన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - దాసరి పాండు

భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 16వ తేదిన జరుగుతున్న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని అందుకు అంగన్‌వాడీ టీచర్లు ,ఆయాలు అధిక సంఖ్యలో పాల్గోని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో పాల్గోని పాండు మాటలాడుతు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అంగన్‌వాడి టీచర్ల,ఆయాల సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# పల్లెకు పోదాం పదండి

## - కేంద్రంలోని బిజెపి పథకాలను వివరిదాం

## - పాశం భాస్కర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃకేంద్రంలోని నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలోని అన్ని గ్రామాల లో తిరుగుతు ప్రజలకు తెల్పాలని జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలో జిల్లా అధ్యక్షులు ఆద్వర్యంలో ప్రీపరేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాశం భాస్కర్ మాటలాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను,అబివృద్ధి పథకాలను వివరించాలని తెల్పారు.ప్రతి గ్రామములో ఒక్కరోజు రాత్రి ఉండాలని ,ప్రజలతో మమేకం కావాలని తెల్పారు.ఈ కార్యక్రమములో పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ చేరిగే శ్రీనివాస్,దూడల బిక్షం,చిక్క కృష్ణ,వెంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు ఉమాశంకర్‌రావు,నల్లమాస శేఖర్‌గౌడ్ పాల్గోన్నారు.

# మార్చి 20న కోదండ రామాలయం ప్రతిష్టా మహోత్సవం

## 16 నుంచి వేడుకలు విజయవంతం చేయాలి

## ధర్మకర్త నాగుబండి రంగా





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని కోదండరామాలయం ప్రతిష్టా మహోత్సవం మార్చి నెల 20వ తేదీన ఉంటుందని ఆలయ ధర్మకర్త నాగుబండి రంగా తెలిపారు. స్థానిక ఎన్.ఆర్ కంఫర్ట్స్‌లో ప్రతిష్టా మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. మార్చి నెల 16వ తేదీన శోభాయాత్ర, 17న జలాధివాసం, 18న దేవతా మూర్తుల ఊరేగింపు, 19న బలిప్రధానం, 20న ప్రతిష్టా మహోత్సవం, అన్నదానం, శాంతి కళ్యాణంతో వేడుకలు ముగుస్తాయన్నారు. పట్టణ వాసులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పట్టణ వాసులు వేడుకల నిమిత్తం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, చెన్నకేశవరావు, వెంపటి మధుసూదన్, కొత్తూరు శ్రీనివాసరావు, నరసింహారావు, బ్రహ్మం పాల్గొన్నారు.

## నాడు నేను రాను బిడ్డో సర్కారు దావకానకు అన్నవారు

## నేడు పోదాం బిడ్డో సర్కారు దావకానకు

### – నూతన ఆసుపత్రి భవన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేల్





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవనానికి శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం భూమి పూజ కార్యక్రమము ను నిర్వహించినాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కల సహకారమైన వేళ నాడు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అంటే నేడు పోదాం పద బిడ్డ సర్కార్ దవాఖానికి అంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దశ మారింది 24 గంటలు ప్రభుత్వ డాక్టర్లు మెరుగైన సేవలు చేస్తూ అందుబాటులో ఉంటారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యకు, వైద్యకు ముందడుగు వేశారన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వైద్య రంగాన్ని పటిష్టం చేసింది ఆరోగ్యమే మనకు అన్నింటిని మించిన సంపద నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఉంటే మరింతగా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఆసుపత్రి ద్వారా ప్రజలకు సత్వర వైద్యం సేవలందించే సామర్థ్యం పెంచడం ద్వారా వైద్య సేవలు సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్రావు, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి ఎంపీడీవో భీమ్ సింగ్, ఎంపీపీ కవిత, వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, మెడికల్ సూపరింటెండెంట్, జూనియర్ డాక్టర్లు, సముద్రాల సూరి, యాదగిరి, సోమన్న, సతీష్, జిఎన్ఎమ్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో కొంపల్లి 'వెదిరే' బ్రదర్స్



**- తన తల్లి వెదిరే పూలమ్మ పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు**

**- ఆపదలో ఉన్నవారికి అండగా వెదిరే బ్రదర్స్**

**- పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహం అందిస్తున్న పూలమ్మ ఫౌండేషన్**

**- సూర్య ప్రతినిధితో చిట్ చాట్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు వెదిరే బ్రదర్స్ నిత్యం ప్రజా సేవలో ఉంటూ కొంపల్లి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహా యంగా తోడ్పాటు అందిస్తున్నారు. తమ తల్లి వెదిరే పూలమ్మ పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి కొంపల్లి గ్రామము అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నారు. వెదిరే బ్రదర్స్ మెగా రెడ్డి, విజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కలిసి వాళ్ళ అమ్మ దివంగత వెదిరే పూలమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. కొంపల్లి గ్రామ అభివృద్ధి కొరకు వెదిరే బ్రదర్స్ కృషి ఎల్లప్పుడూ ఉంటుందని సోమవారం సూర్య ప్రతినిధితో చిట్ చాట్ లో తెలిపారు. గ్రామంలోని పేద కుటుంబాలకు, గ్రామాభివృద్ధికి, విద్యార్థులకు చేయూతని అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదు అని ఉద్దేశంతో మా అమ్మ పేరు మీద ప్రోత్సా హం అందిస్తామని తెలిపారు. గ్రామంలో నిరుపేద వాళ్లకు అండగా ఉంటామని తెలిపారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన నిత్యం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

మండలంలో, జిల్లాలో కొంపల్లి గ్రామం ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొంపల్లి గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి ముందుకు తీసుకువెళ్తామని ప్రకటించారు.గ్రామంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని తెలిపారు.ఏ చిన్న సమస్య వచ్చిన స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో పని చేసి సమర్థవంతంగా పరిష్కారం చేస్తామని తెలిపారు. తమ తల్లి జ్ఞాపకార్థం రాబోయే రోజుల్లో వివిధ కార్యక్రమాలతో గ్రామ అభివృద్ధితో పాటు యువతకు అండగా ఉంటామని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సన్నాహక సమావేశం







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహగార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సన్నాహక సమావేశంకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటిసందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్, పల్లెపాటి సత్యనారాయణ భారీగా హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పే శిరసావహిస్తాము. ఇప్పటికే 17 పార్లమెంట్ నియోజకవర్గముల సమావేశంలు తెలంగాణ భవనంలో నిర్వహించుకున్నాము. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు కావలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టాము. ప్రతి ఒక్కరి సూచనలు సలహాలు తీసుకొనికార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తాము. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. వందకు వంద శాతం ప్రజల్లో కేసీఆర్ అభివృద్ధి పథకాలు ప్రజల మనసుల్లో మెదుగు తున్నాయి. 2028లో కేసీఆర్ నాయకత్వంలో భారాస అధికారంలోకి రావటం ఖాయం. అమలు కానీ హామీలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చింది లంకె బిందెల కోసమేనా.ప్రజలకు రుణమాఫీ ఎందుకు చేయలేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కదా రైతుల వద్ద ఒక క్వింటాలు బియ్యం కూడా కొనలేదు.ప్రజలకు ఇప్పటికి వరకు రైతు బంధు లేదు, రైతు రుణమాఫీ లేదు సరిగ్గా. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 లక్షల మందికి రైతులకు పూర్తి స్థాయిలో బంధు వచ్చిందా అని మేము అడుగుతున్నాము ? రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అనే విష యం మరచి మాట్లాడుతున్నారు. ఇంకా ప్రతి పక్ష నాయకుడులా మాట్లాడుతూ న్నాడు. బీఆర్ఎస్‌ను ఇంత వరకు బొంద పెట్టె నాయకుడు పుట్టలేదు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు అమలు చేయకపోతే 100 రోజుల తదుపరి ప్రశ్నించి తీరుతాం. రేపటి లోక్ సభ ఎన్నికల్లో పార్టీని మరింత పటిష్టం చేయాలని బీర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు.



# సిఐని శాలవతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## శాంతి భద్రతలు పరిరక్షిస్తాము : సీఐ ధనుంజయ్య గౌడ్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ పై వచ్చి ఇటీవల నూత నంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ధనుంజయ్య గౌడ్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు రామావత్ తులసి రామ్‌నాయక్ సోమ వారం సర్కిల్ ఆఫీస్‌లో సీఐని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలో, సర్కిల్ పరిధిలోని పీఏ పల్లి, గుర్రంపోడు మండలాల్లో సైతం శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామని, ఇక్కడి ప్రాంత వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు, వ్యాపారస్తు లు, వివిధ విభాగాల సంగాల సభ్యులు అందరూ సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో విజయ్, కళ్యాణ్, నాగేందర్ పాల్గొనడం పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రతా మాహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారి అద్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సంఘం హైదరాబాద్ వారి సహకారంతో నారాయణగూడ లోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి నందు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ పి. విశ్వ ప్రసాద్, ఐపీఎస్, అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ ( ట్రాఫిక్), హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... రోడ్ మీద ఎప్పుడు కూడా ఎదురు వచ్చే వాహనాన్ని పేస్ చేసుకొని నడవాలి, చాలా మందికి తెలియకత తప్పులు చేస్తున్నారని అన్నారు. ప్రతి సిటిజెన్ తప్పకుండ ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్స్ చదవాలి అన్నారు. మొదట మనల్ని మనం కాపాడుకోవాలి, లేనిచో ఏమి సాధించలేము అన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ, సిగ్నల్ జంప్ చేస్తు నిర్లక్ష్యగ వాహనాలు నడువుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు అని అన్నారు. దీనితో వారి అమూల్యమైన ప్రాణములు పోగొట్టుకోని, వారి కుటుంబాలలో విషాద ఛాయలు నెల కొంటున్నాయి అని చెప్పారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి మరియు మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. ముఖ్యంగా యువత దేశాభివృద్ధికి ఆదర్శప్రాయంగా నిలవాలి అని చెప్పడం జరిగింది. కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయరాదని, చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకొని వారి తల్లితండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరిం చారు. ఈ సందర్భంగా సుమారు 2000 మంది విద్యార్థులతో కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ నుండి నారాయణగూడ లోని శాంతి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ 2,డిసిపి ఎన్ అశోక్ కుమార్ , అడిషనల్ డిసిపి ట్రాఫిక్ శ్రీ మహమ్మద్ షాకీర్ హుస్సేన్ ఈస్ట్ జోన్ ఎసిబి ఎస్ సంపత్ కుమార్ ఏసీబీ టిటిఐ బేగంపేట్ జి శంకర్రాజు నారాయణగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ వి శాంతి, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, ఎల్ టి, ఎం మౌనిక, ఎల్ టి రాజ్ పురోహిత్ ఊర్మిళ, ఎన్సిసి ఎన్ వై కె ఎస్ స్టేట్ డైరెక్టర్ ఏ ఆర్ విజయ, జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తా

## యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; సమాజంలోని పేదలు ఆదుకునేందుకు తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరిచి ఆదుకునేందుకు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. శివ మాలధారణ స్వాములకు సన్నిధానం షెడ్ నిర్మాణంకు ఆర్థిక సహాయం అందజేసినందుకుగాను వాసవి కాలనీలో నీ ఆయన నివాసంలో ఉపేందర్ రెడ్డి నీ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా శివ స్వాములు మాలధారణ ధరించి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉంటున్నారు. వారికి ఉండడానికి అనువైన సన్నిధానం లేదనే విషయం తెలుకున్న చిలుక ఉపేందర్ రెడ్డి శివ స్వాములకు సన్నిధానానికి షెడ్డు నిర్మాణం, ఫ్లోరింగ్ కూడా సిద్ధం చేసి వారికి పూజలు చేసుకొని, ఉండడానికి అనుకూలంగా చేయించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్, వెంకటేష్, జగదీశ్, బాలకృష్ణ, కుమార స్వామి, మల్లేష్, సంజయ్, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :యువతులు, మహిళలు హొయలుపోతూ ర్యాంప్ వాక్ చేస్తూ సందడిచేశారు. వీనస్-స్టార్ లైట్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు సోమాజీగూడలోని కత్రియాహోటల్లో ఆదివారం రాత్ర ఆద్యంతం రసవత్తరంగా జరిగాయి. యువతులతో పోటీగా మహిళలు విభిన్న డ్రస్సులతో వాక్ చేస్తూ కనువిందు చేశారు. ఈ వేడుకలకు నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్, వైఎస్ భారతిలు హాజరై వేడుకలను ప్రారంభించి పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలను సత్కరించారు. ఒకేసారి మిస్, మిసెస్ పోటీలను సౌత్అండియా లెవెల్ లో ఏర్పాటుచేయడం మంచి పరిణామమని, వేడుకలను నాంది పలికిన నిర్వాహకులు స్టార్ట్ ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్స్ ఎండీ జయంతి రామచంద్రన్, వీనస్ ఫిల్మ్ ఈవెంట్స్ ఎండీ జేజే కశ్యప్ లను అభినందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సీనియర్ జర్నలిస్ట్, సుమన్ టీవీ సీఈఓ జర్నలిస్ట్ ప్రభు, పలు అందాల పోటీల విజేతలు ఉషాప్రసాద్, ప్రియాంక సర్కార్, సోనిభట్, సుధాజైన్ లు వ్యవహరించారు. మిస్ సౌత్ ఇండియాగా సునీత, రన్నరప్ గా మహాలక్ష్మి, మిసెస్ సౌత్అండియాగా చరిత, రన్నరప్ త్రిష్మ గెలిచారు. వారికి కిరీటాలను అందించి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఏఆర్ఆర్ గ్రూప్, ఫార్టీసిక్స్ ఎకర్స్, ఏఆర్ఎం బ్యూటీ, ఈస్ట్రన్ సన్ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణరాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో, ఎ. ఎ. టి. ఎమ్, కె. పి. హెచ్.బి. హైదరాబాద్ వార్షికోత్సవ వేడుక వైభవోపేతం గా 4.2.24, ఆదివారం, భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా శ్రీ కృష్ణ నృత్యాలయం, నాట్య గురువు జే.శ్రీ కృష్ణ శిష్య బృందంచే రామాయణ లోని ఘట్టాలు ప్రదర్శన, అనంతరం శ్రీ కృష్ణ రాయబారం పౌరాణిక పద్యానాటకం ప్రదర్శింపబడింది. శ్రీకృష్ణుని గా జి. కిషోర్ కుమార్, అర్జునునిగా జి. శ్రీనివాస్, దుర్యోధనునిగా ఎ. రాంజీ అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.ఇతర ముఖ్యభూమికలను పేరుపొందిన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు.అధిక సంఖ్యలో ఆహుతులు హాజరై కార్యక్రమం జయప్రదం చేసారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నా వంతు కృషి : శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సోమవారం శేరీ సతీష్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.స్వర్గీయ సీఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్, రెండు కమాన్ లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి కృష్ణ, డాకయ్య, సాయి, కే నర్సింగరావు, జె సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్



నాచారం, మేజర్న్యూస్ : కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యద ర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్ . కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజక వర్గం ఇంఛార్జీ పరమేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్- హెచ్బీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాయిని ఉదయ్ కిరణ్ కుమార్ను ఎన్నుకొవండం జరిగింది. రాయిని ఉదయ్ కిరణ్ కుమార్కి నియామక పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్రెడ్డి. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ కుమార్ మాట్లాడుతు డివిజన్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

# షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన చున్నూ పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ అఫ్ఫైర్స్ సలహాదారులు షబ్బీర్ అలీని మూసా పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో పలువురు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్ అలీ నివాసంలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని చున్ను పాషా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ నహిం, అస్లం, సోఫీ, ఖాజా, జాకీర్, ఇర్ఫాన్, టీంకు, చైతన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం దిష్టి బోమ్మను దగ్గం చేసిన బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆద్వర్యంలో స్దానిక ప్రిన్సి చౌరస్దా వద్ద సిఎం రేవంత్‌రెడ్డి దిష్టి బోమ్మను దగ్దం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గోని మాటలాడుతు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంలో దూషించడం సరైన విదానం కాదని అన్నారు. వెంటనే కేసిఆర్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. లేనిచో రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ది చెప్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఆబోతుల కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గోన్నారు.

# కోర్రతండ గ్రామంలో పిఎచ్‌సి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొర్ర తండా గ్రామపంచాయతీలోని ప్రజలకు ఎలర్జీ, ఒళ్ళు నొప్పులు ఒక్కసారిగా విజృంభించడంతో ఆశా వర్కర్ సూచన మేరకు కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అక్కడ ప్రత్యేక హెల్త్ క్యాంపు ను డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కుర్ర తండా గ్రామ ప్రజలు చాలా బాధ పడుతున్నారని వారికి మెడికల్ క్యాంపు లో ప్రత్యేక శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 100 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. చాలామందికి రక్త పరీక్షలు కూడా చేసినారు. గ్రామంలో దోమల బెడద నివారణ కోసం ప్రత్యేక మందులు పిచికారి చేశారు. ఈ తండాలో హెల్త్ క్యాంపు మరో రెండు రోజుల వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం నాయక్, కొండమల్లేపల్లి పిహెచ్సి డాక్టర్ ఉషారాణి, పిఎచ్‌సి మెడికల్ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సమ్మక్క - సారక్క జాతర

## రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట బోనాలతో ఊరేగింపు



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : తొగర్రాయి సమ్మక్క - సారక్క దేవాలయంలో జాతర కొనసాగుతున్నది. రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. కోలాటాలు, వేషధారణలు, బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. సమ్మక్క - సారక్క గద్దె వద్ద పూజలు చేసినట్లు పూజారి గవిని సైదమ్మ తెలిపారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సాగర్ నీటి విడుదలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ప్రశంసలతో హర్షం వ్యక్తం చేసిన రైతులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః గరిడేపల్లి మండలం గానుగబండ కొండాయిగూడెం మఠంపల్లి మండలం హనుమంతుల గూడెం రైతులు మూడవ మేజర్ కు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరగా మంత్రి తక్షణమే నీటి విడుదల కై అధికారులకు పిఫార్సు చేశారు. సోమవారం వేములూరు ప్రాజెక్టు జాన్ పాడ్ మేజర్ కు నీటి విడుదల చేశారు. ఈ విషయమె రైతులు ఎన్నో కష్టాలు పడి చేతికొచ్చిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే బావులు ఎండిపోయి బోర్లు ఆగిపోతుంటే సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి స్పందించి సాగర్ నీటిని విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం గానుగ బండ హనుమంతుల గూడెం రైతులు కందుల కోటిరెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మారెడ్డి మల్లారెడ్డి తల్లి ఇమ్మారెడ్డి చొక్కమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం వారి దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై



ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపర్తి జ్ఞాన సుందర్,స్థానిక ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి,కట్ట మల్లారెడ్డి,సురుకంటి చంద్రారెడ్డి,పసుల అశోక్ యాదవ్, సామ ఉపేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గంగయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై అంగన్వాడి టీచర్లకు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నులి పురుగు నివారణ మాత్రలు అందేలా అంగన్వాడీలు,ఆరోగ్య సిబ్బంది జాగ్రత్త వహించాలని అన్నారు. మాత్రలను వయసుకు తగినట్లుగా ఎంత నమూనాలో ఉపయోగించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, చిన్ని, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటర్లు నమోదు చేసుకోండి



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలోని వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియెజకవర్గం ఉప ఎన్నిక ఓటర్ల నమోదుకి చివరి తేదీ 06-2-2024 కాగా అప్లికేషన్ ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయడంలో తలెత్తిన సాంకేతిక సమస్యలు, పట్టభద్రుల ఓటర్స్ మరియు ఆఫీసర్స్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ మొదలైన కారణాల వలన కిందటి ఎన్నికలలో కంటే ఇప్పుడు చాలా తక్కువ మంది 2.50 లక్షల మంది మాత్రమే నమోదు చేసుకోవడం జరిగింది, కిందటి ఎన్నికలలో 6.50 లక్షల మంది నమోదు చేసుకున్నారు ఇట్టి విషయం పై ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ సోమవారం ట్విట్టర్‌లో సిఇఓ తెలంగాణ (తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి) ఓటు నమోదు చివరి తేదీ ని 16-2-2024 వరకు పొడిగించి ఎక్కువ మంది పట్టభద్రులు ఓటు హక్కుని నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా విన్నపించరు.అదే విధంగా "ఓటు అనేది ప్రజాస్వామ్య జీవనాడీ అని దానిని ప్రతి ఒక్కరూ వినియెగించుకొనేలా అవకాశం కల్పించవలసిందిగా కోరారు"

# మునుగోడు నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఎర్ర శంకర్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం కార్యాలయం నందు మునుగోడు నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఎర్ర శంకర్‌ని నియమించడం జరిగింది. ఎర్ర శంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తానని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంగోలు సునీల్ తదితరులు ఉన్నారు.



### మిర్యాలగూడ నియోజకవర్గంలో

### ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని

# మున్సిపల్ కమిషనర్‌కి వినతి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః మిర్యాలగూడ నియోజకవర్గం పరిదిలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సోమవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ కి తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ప్లాస్టిక్ నిషేధం ఉన్నప్పటికీ ప్లాస్టిక్ వాడకాన్ని కొనసాగిస్తున్నారని, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఎక్కడపడితే అక్కడ ప్టాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డిస్పోజలను, చెత్తను రోడ్లపై వేస్తూ, మురికి కాలువల్లో పడేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల జంతు జీవ ప్రాణులు అనారోగ్యాల బారిన పడుతున్నాయని, మానవ జీవ ప్రాణులకు కావలసినటువంటి గాలి కలుషితమై అనారోగ్యం బారిన ప్రజలు పడుతున్నారని, మురికి కాలువలలో ప్లాస్టిక్, చెత్త, చెదారం వేయడడం వల్ల మురికి కాలువలు ఎక్కడికక్కడే నిండిపోయి దుర్వాసన వెదజల్లడమే కాకుండా స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోయారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని షాపు యాజమాన్యాలు కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్తను మురికి కాల్వలో వేస్తున్నారని, ఈ విధంగా వేయడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల విష జ్వరాలు ప్రజలకు ప్రబలుతున్నాయన్నారు. ఇలాంటి షాపులపై మున్సిపల్ సిబ్బందితో టీంను ఏర్పాటు చేసి నోటీసులు జారీ చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడే షాపులపై జరిమానా విధించి కవర్లు, ప్లాస్టిక్ వాడే షాపులపై నోటీసులు జారీ చేయాలని, వాటిని అమ్మకుండా చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ, సాగర్ రోడ్డు, ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మురికి కాలువలలో చెత్త, చెదారం భారీగా పేరుకుపోతుందన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. విష జ్వరాల బారి నుండి కాపాడాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మురికి కాలువలో చెత్త పేరుకుపోకుండా కాపాడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో తెలంగా యువజన సేవా సంఘం ఉపాధ్యక్షుడు చేగొండి మురళి యాదవ్, చిమట ఎర్రయ్య యాదవ్, జవ్వాజి సత్యనారాయణ, భిక్షాలు, గంగరాజు, కిరణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లికల్లు వరదపాక వెంకటయ్యని పరామర్శించి

# ఆర్థిక సహాయం అందజేసిన

# బుసిరెడ్డి పాండురంగా రెడ్డి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః నల్లగొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్లు గ్రామ వాస్తవ్యులు అయినటువంటి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకొని పక్షవాతంతో బాధపడుతున్నారని వరదపాక వెంకటయ్యను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, సర్పంచ్ రామచంద్రం, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, దుబ్బ చెన్నయ్య, ముస్తాఫ, కున్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్, వంగాల భాస్కర్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, వాడపల్లి శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహాలు తొలగించుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపల్ కేంద్ర పరిధిలో విస్తరణలో భాగంగా రోడ్డు వెంబడి ఉన్న గృహాలు తొలగించుకోని గృహ యజమానులు తమ గృహాలను తొలగించుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశించారు. సోమవారం మున్సిపల్ సిబ్బంది ఇల్లు తొలగించుకోని గృహ యజమానులను కలిసి తొలగించుకోవాల్సిందిగా కోరారు. ఇంటి యాజమానులు త్వరగా తమ యొక్క గృహాలను తొలగించుకున్నట్లయితే రోడ్డు విస్తరణ పనుల నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని, లేని యెడల మున్సిపల్ సిబ్బందిచే అట్టి కట్టడాలను తొలగించబడునని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ గ్రామ కమిటీ ఎన్నిక



నాగారం, మేజర్‌న్యూస్ ః నాగారం మండలం మాచిరెడ్డి పల్లి గ్రామంలో సోమవారం ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్క ర్, జిల్లా జనరల్ సెక్రటరీ మాదా మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మోదాల విజయ్‌లు ఎన్నిక నిర్వహించి నియామక పత్రాలు అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నాతి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఈదుల విజయ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ పరశురాములు, కోశాధికారి వడ్డే గణేష్, కో ఆర్డినేటర్ తాడోజు అజయ్, సోషల్ మీడియా నాతి కర్ణాకర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈకార్యక్రమంలో రాము, శ్రీశైలం, సాయి, లక్ష్మణ్, మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

### మాజీ ప్రభుత్వ విప్

### గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

### బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు

### బీమా చెక్కులు అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండలం నమిలె, గుండాల మండలం బండకొత్తపల్లి, వెల్మజాల గ్రామాలకు చెందిన ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఒకొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ముగ్గురుకి రూ.6 లక్షల చెక్కులను సోమవారం యాదగిరిగుట్టలో అందజేసిన మాజీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి.

# శివాలయంలో

# స్వామి వారి ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 34,02,176.

# జిల్లా ఇంటర్ విద్యాధికారిని

# సస్పెండ్ చేయాలి

### - విద్యార్థులు లేకుండా

### ప్రాక్టికల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన డిఐఈఓ

### - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు

### రమావత్ లక్ష్మణ్ నాయక్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మూత పడడానికి జిల్లా ఇంటర్ విద్యాధికారి డిఐఈఓ కంకణం కట్టుకున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఆరోపించారు. భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ మల్లేపల్లి మండల కమిటీ సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ డిఐఈఓ గత మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో సమస్యలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుచున్నవి అన్నారు. ఎక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా సమస్యలు ఉన్నాయని ఆ సమస్య పై విచారణ జడ్పి వివరాలు బహిర్గతం అవుతాయని ఆరోపించారు. ఇప్పటివరకు బయటపడిన సమస్యలపై సంబంధిత అధికారి పై ఏ యాక్షన్ తీసుకున్నారనే ది మాత్రం ఎవరికీ తెలియ రాలేదని ఆరోపించారు. నల్లగోండ జిల్లాలో దొంగ సర్టిఫికెట్లతో అనేకమంది ఉద్యోగులు రెగ్యులర్ అయ్యి విధులు నిర్వహిస్తున్నా వారి పైన ఏ చర్యలు లేవు అని ఆరోపించారు. దీనివల్ల నిజమైన సర్టిఫికెట్లు ఉన్నవారు బదనామవుతున్నారు అని అన్నారు. ఎంతో గొప్ప చదువులు చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది అని తెలిపారు. అనేక ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న తగాదాలకు డీఐఈఓ ఓనే కారణం అని ఆరోపించారు. చిన్న సమస్య ప్రారంభంలోనే పరిష్కరించక దానిని పెంచి తన స్వలాభం కోసం ఉపయోగించుకోవడం వల్ల ఇవ్వాలా జిల్లాలో ఒక ప్రిన్సిపాల్ సస్పెండ్ అయ్యాడు అన్నారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కరించకుండా, వాటిని పెద్దగా చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నిర్వీర్యం కావడానికి ప్రధాన కారకుడు తానే అవుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, బేబీ, అనూష, రోజా అభిరామ్, ఆంజనేయులు గణేషు,రాము తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ నాయక్ తో పాటు పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

